## : సుందరకాండ పఠనం - కార్యక్రమ ప్రారంభంలో.... : (25.09.2020)

పల్లవి : విపరీతము లివి వినరాదు
వుపమలెల్ల మీవొద్దనె కలిగె ॥విప॥

చరణం : వువిదవదనచంద్రోదయవేళను
రవియగుసూర్యప్రభ నీవేగగ
యివల నవల మీయిద్దరివలననే
దినమును రాతిరి దెలియగ గలిగె ॥విప॥

చరణం : అంగనతురుముమహర్ని (హాని?)శి వేళను
రంగగు సూర్యప్రభ నీవేగగ
సంగడి వెలుగును సరి జీకటియును
చెంగట మీయందే చెప్పగ గలిగె ॥విప॥

చరణం : కాంతమోవి చుక్కల(లు?) నిండువేళ
రంతుల సూర్యప్రభ నీవేగగ
యింతట శ్రీవేంకటేశ్వర మీయందే
కాంతులు గళలును గలయుట గలిగె ॥విప॥

\- - -